టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు నగదు బహుమతి అందజేత

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందజేశారు. దాత మరియు పాఠశాల పూర్వ విద్యార్థి నడికట్టు.విష్ణువర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో ప్రతినెలా నిర్వహించ నున్న టాలెంట్ టెస్ట్ లో విజేతలైన విద్యార్థులకు ప్రతి నెల రెండు వందల రూపాయల చొప్పున పారితోషికం అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు గని.వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రతిభా ప్రోత్సా హకాలు విద్యార్థులలో నైపుణ్యాలను పోటీ తత్వాన్ని పెంపొందిస్తున్నాయంటూ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

దర్శి వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : మాజీ సర్పంచ్ దర్శి వెంకట మనోహర ప్రసాద్ కుమారుడు వివాహ మహోత్సవ రిసెప్షన్ శుక్రవారం రాత్రి స్థానిక పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవముగా జరిగింది. కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వది ంచారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్, సోమిశెట్టి శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపిపి పువ్వాడి రాంబాబు తదితరులు నూతన వధువరులను ఆశీర్వదించారు.

మౌలాలి కుమార్తె వివాహ ఆహ్వానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి కుమార్తె వివాహానికి నియోజకవర్గంలోని అందరూ హాజరు అవ్వాలని ఆయన శనివారం తెలి పారు. మండలంలో తన స్వగృహం నందు ఈ వేడుకలు జరుగుతున్నాయని అందరూ విచ్చేసి వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆదివారం విందు ఏర్పాట్లు చేసినందున ఆరగించి తమ కుమార్తె సమీరాను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై అవగాహన పెంచాలి

టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై బూత్ కమిటీ కన్వీనర్లు బూత్ కమిటీ సభ్యులు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించా లని మార్కా పురం టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెదారి కట్ల ఇరుసల గుండంసిద్ధవరం గోట్ల గట్టు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహి ంచి ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని వారం రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు బూత్ కమిటీ సభ్యులు నాయకులు సైనికుల్లా పనిచేసే రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించా ల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య తెలుగు యువత నియోజకవర్గ నాయ కులు పెరికే సుక్ దేవ్ జవ్వాజి భాషాపతి నాయుడు కాశిరెడ్డి కృష్ణారెడ్డి పరికుట్టి వెంకటరామిరెడ్డి కిలారి బొంతయ్య పరిటాల సుబ్బయ్య పరిటాల తిరుపతయ్య గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకు దారపనేని బూరి విరాళం రూ.1,31,116

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసివున్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 1,31,116 రూపాయలు శనివారం దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకట సుబ్బయ్యలకు అందజేశారు. అయ్యప్ప స్వామి వారికి బంగారు తొడుగు అనే బృహత్తర కార్యక్రమం చేపట్టామని తెలిపిన వెంటనే స్పందించి భూరి విరాళము ఇవ్వడమే కాకుండా తన సహచరుల ద్వారా, మిత్రుల ద్వారా, విరాళాలు సేకరించా రని అయ్యప్ప స్వామి దేవస్థానానికి దారపనేని చంద్రశేఖర్ 2018 సంవత్సరంలో శాశ్వత అన్నదానానికి దాతాలచే 27 లక్షల విరాళాలు సేకరించారని, ప్రతి సంవత్సరము రెండు నెలలు ఉచిత అన్నదానం చేయడానికి ఆయన సహాయ సహకారాలు కొనియాడదగినవని దాతలు దారపనేని ని ఆదర్శంగా తీసుకొని స్వామివారికి విరాళాలు ప్రకటించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ, (మణికంఠ స్వామి) ప్రధాన అర్చకులు, దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పేర్కొన్నారు.

అనాథలకు దేవాలయం కస్తూర్బా విద్యాలయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కస్తూర్బా విద్యాలయం అనాథలకు దేవాలయం అని యర్రగొండపాలెం ఎంఈఓ పి. ఆంజనేయులు అన్నారు. శనివారం కేజీబీవీ నందు 7వ తరగతి విద్యార్థి వి.హర్షిణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఇఓ పి.ఆంజనేయులు, సీఆర్పీ మూర్తి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తల్లిని గాని తండ్రిని గాని కోల్పోయిన చిన్నారులకు ధైర్యాన్ని కోల్పో కుండా ప్రేమతో వారి పట్ల ఆదరణ చూపిస్తున్న టువంటి ప్రిన్సిపాల్ ఎస్.తిరుమల దేవిని అభినందించారు. ప్రతి తరగతిలో ఉన్నటువంటి అనాథలు, సెమీ అనాథలు ప్రత్యేక శ్రద్ధతో వారిలో చైతన్యం, ధైర్యం, వెలుగును నింపి వారిని బావి భారత పౌరులుగా సమాజంలో సమున్నత స్థానంలో ఉంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని వివరించారు.

భూసేకరణలో నష్టపరిహార క్లెయిమ్స్‌ను 15 రోజులలో పంపించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణలో నష్టపరిహార క్లెయిమ్స్‌ను 15 రోజులలోగా తనకు పంపించాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. శనివారం ప్రకాశం భవనం లోని తన ఛాంబరులో ఈ అంశంపై వారితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. 216, 565, 544(డి), బి. కె.వి., 167(బి), 765 జాతీయ రహదా రులకు సంబంధించిన నష్టపరిహార క్లెయిమ్స్ స్థితిగతులపై ఆయన ఆరాతీశారు. ఇప్పటికే అవార్డు పాస్ చేసినందున ఈ భూములను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పేరుతో ఆన్లైన్ చేయడానికి కూడా ప్రతిపాదనలు పంపించాలని వారిని ఆదేశించారు. ఇకపై ప్రతివారం సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

విద్యా వైద్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్యానికి, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎంత గానో కృషి చేస్తున్నారని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల కేంద్రం అయినా దోర్నాలలో ప్రభుత్వ సామాజిక వైద్యశాల నందు నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం నాడు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొద టగా మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వైద్యశాల లోనకు ఆహ్వానించారు. అనంతరం వైద్యశాలలో ఏర్పాటు చేసినటువంటి శిలాఫలకం ప్రారంభోత్సవం నిర్వహించారు. తరువాత ఆసుపత్రి భవన ప్రారంభోత్సవము, హాస్పటల్లో ఉన్నటువంటి వివిధ విభాగాలను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఐటీడీఏ డీప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమములో తొలుత నిర్మాణ సంస్థ మేఘ ప్రతినిధి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నాబార్డ్ నిధుల ద్వారా మూడు కోట్ల రూ. యలు ఈ భవనమునకు మంజూరై కావడం జరిగిందని ఈ యొక్క కాంట్రాక్టులు మెగా సంస్థ ద్వారా పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్ర మంలో డీసీహెచ్ మూర్తి మాట్లాడుతూఈ వెనుకబడిన ప్రాంతం లో ఇలాంటి వైద్యశాలలను నిర్మించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా ఈ యొక్క వైద్యశా లలో ఇంకా కొన్ని కావలసిన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా వైద్యశాలలో అన్ని విభాగాలకు వైద్యాధికారుల నియమించడం జరుగుతుందని అందులో భాగం గానే పారామెడికల్ సిబ్బందిని సైతం పూర్తి స్థాయిలో నియమించి వైద్యశాల 24గంటలు. కొనసాగే లాగున కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం లోని ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పెద్దదోర్నాల ఎర్రగొండపాలెం పుల్లలచెరువు మండలాలలో అధికంగా చెంచు గిరిజనులు నివసిస్తున్నారని వారికి మెరుగైన వైద్య సదుపా యాలను కల్పించాలి అంటే ఇలాంటి వైద్యశాలల నిర్మాణం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అదేవిధంగా ఈ యొక్క వైద్యశాలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవ లను ఉపయోగించుకుంటూ మన సాటివారైన గిరిజనులకు సైతం మన వంతు సహాయ సహకారాలు అందించి వారికి కూడా మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ వెనుకబడిన ఈ పశ్చిమ ప్రాంతంలో దోర్నాలలో రాష్ట్రస్థాయి కార్పొరేటు వైద్య సదుపాయాలతో కూడినటువంటి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మరియు దోర్నాలలో ఉన్న సామాజిక సాధారణ ఆసుపత్రికి నూతన భవనములు, అందులో వైద్యులను అనునాతన వైద్య పరికరాలను సైతం ఏర్పాటు చేయడం జరుగు తుందని, దీనివలన కార్పొరేట్ వైద్య సేవలు మన వెనుకబడిన ప్రాంతం దోర్నాలలోనే లభించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంతో ఇంతటితో ఆగటం జరగదని దీనితో పాటుగా దోర్నాలలోని అయినముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్నటువంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సైతం త్వరిత గతిన నిర్మించి అందులో అన్ని రంగులతో అన్ని వైద్య విభాగా లను ఏర్పాటు చేసి, మన పశ్చిమ ప్రాంత ప్రజలకు అందరికీ విలువైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయడం జరుగు తుందని, దీనికిగాను ఆయనముక్కల గ్రామం నుండి రైతులు స్వచ్ఛందంగా భూమిని ఇవ్వడం జరిగిందని వారిని మనందరం కూడా అభినందించవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాబోవు రోజులలో ఈ దోర్నాల వైద్యశాలను జిల్లా ఆసుపత్రిగా సైతం అప్గ్రేడ్ చేయుటకు కృషి చేసేస్తానని అందులో భాగంగానే ఎర్రగొండపాలెం లేదా దోర్నాలకు ఈ అవకాశం వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో మెడికల్ కాలేజీలు చాలా తక్కువగా ఉండేటివి అని ,వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను శాంక్షన్ చేయటం, వాటిలో సుమారు 5 కళాశాలలు పూర్తి అయి వాడుకోలోనికి రావడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన మార్కాపురం కేంద్రంగా మెడికల్ కాలేజీ మంజూరు కావడం జరిగిందని, దీంతో మన ప్రాంత ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా దోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్కు సైతం తన వంతు కృషి చేస్తానని త్వరలోనే అక్కడ బస్టాండు నిర్మాణం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో అతిథులను సన్మానించారు. వైద్యశాల సూపరిండెంట్ భాస్కర్ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజ, యల్లేష్, జెడ్పీటీసీ లతా బాయ్, గ్రామ సర్పంచ్ చిత్తూరు హారిక, ఎంపీ డీవో నసర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ పంచాయతీ రాజ్ డి. సుబ్బారెడ్డి మండల కన్వీనర్ గంట వెంకట్ రమణారెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు వెన్న కాశి రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జోగి వెంకటనారాయణ, యాక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, దూదేకుల రసూల్, వల్లభనేని పవన్ కుమార్, వహాబ్ ఖాన్, గంటవనిపల్లె పల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ భర్త పొందుగుల వెంకట రెడ్డి, చిన్న గుడిపాడు ఎంపీటీసీ రాజాకృష్ణ, రామచంద్ర కోట సర్పంచ్ ఏసోబు, డీస్ట్రిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎన్. మూర్తి, ఐటీడీఏ పీవో బి. రవీంద్రారెడ్డి ఐటీడీఏ డీప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ శ్రీనివాసరావు హాస్పిటల్ సూపరిండెంట్ పి భాస్కర్ కుమార్, డాక్టర్ యాగ్నిక్క్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రసూల్, డాక్టర్ కళా సంధ్య, డాక్టర్ బాలేశ్వరయ్య, ఆరోగ్య మిత్రలు దర్శనం రాంబాబు మందగిరి చంద్రశేఖర్ సంగటి మణికుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వైద్యశాల సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు సెంచు గిరిజనులు హాజరైనారు.

సీఎం జగన్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

సంక్షేమం పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మెనీ ఫెస్టోలో పొందుపరిచిన హామీలతో పాటు ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు.శనివారం హను మంతునిపాడు మండల పరిధిలోని హనుమంతు నిపాడు తురకపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్ర పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తు ందని అలానే వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగనన్న ఎలాంటి తారత మ్యాలు లేకుండా కుల మతాలు పార్టీలకతీతంగా ప్రతి గడపలో అర్హులందరకు వాలంటీర్ల ద్వారా పథకాలు అందుతు న్నాయన్నారు. నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైసీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్‌ఛార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షు రాలు కస్తాల బేబీ, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ శోభ, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, గురు ప్రసాద్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, చక్కా రామకృష్ణ, మద్ది తిరుపతయ్య, ఏరువ వెంకటరెడ్డి, తదితర సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గృహసారథులు, వాలంటీర్లు, అభిమానులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎ.భారతి

విశాలాంధ్ర-కనిగిరి : గిరిజన హక్కుల మరియు పరిరక్షణ మన అందరి బాధ్యతని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎ. భారతి అన్నారు. శనివారం నల్సా (గిరిజన హక్కుల పరిరక్షణ మరియు అమలు) పథకము 2015, నల్సా (పిల్లలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు రక్షణ) పథకం 2015పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కనిగిరి మండల న్యాయ సేవాధికారి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అధ్యక్షతన పవిత్ర ఫంక్షన్ హాల్లో న్యాయ సేవా శిబిరం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్‌శాఖ, గిరిజన శాఖ, అటవీ శాఖ, పురపాలక శాఖ, రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, మెప్మా, ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంద ర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి మాట్లాడుతూ గిరిజనుల దీర్ఘకాలిక సమస్యలు హక్కుల పరిరక్షణ చట్టాల పర్యవేక్షణ సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలపై మాట్లా డారు. బాలల హక్కులను పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆమె అన్నారు. నల్సా (పిల్లల స్నేహపూరిత న్యాయ సేవలు, రక్షణ)పథకం 2015 అమలులో భాగంగా అన్ని విద్యాలయాలలో విద్యార్థులకు లీగల్ ఎయిడ్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి బాలల హక్కులు వారి రక్షణ కొరకు ఉన్న చట్టాల పై ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. బాలల హక్కుల పరి రక్షణ కోసం పనిచేస్తున్న వ్యవస్థల పై అవగాహన కలిగించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్యామ్ బాబు మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థల సేవలు గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు అందకపోయినా ఎలాంటి సేవలకైనా న్యాయ సేవాధికార సంస్థకు అర్జీ రూపంలో సమస్యను తెలియజేస్తే వారికి సత్వరమే న్యాయం చేస్తామని నల్సా పథకాలు, సేవలపై అవగాహన కలిగించారు.ఎక్సైజ్ కోర్టు స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జి వెంకట స్వామి శర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, ఫోక్సో చట్టం 2012 పై అవగాహన కలిగించారు.బార్ అసోసి యేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య, మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ గిరిజనుల చట్టాలపై అవగాహన కలిగించారు. ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల సేవలు గురించి వివరించారు. వివిధ పాఠశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చారు. గిరిజనులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రలు, మదర్ తెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపాలిటీ కమిషనర్ నారాయణరావు, కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, జిల్లా మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు వేసి..పాఠశాల ప్రతినిధిని ఎన్నిక

పోలీస్ భద్రత మధ్య బాయిలర్ బాక్సును తరలిస్తున్న చిన్నారులు

గెలుపొందిన విద్యార్థికి నియామక పత్రం అందిస్తున్న హెచ్ఎం విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని శనివారం బ్యాలెట్ విధానంలో మాక్ పోలింగ్ ద్వారా పాఠశాల ప్రతినిధిని (స్కూల్ పీపుల్ లీడర్) ఎన్నుకున్నారు. విద్యార్థులకు ఓటర్స్ స్లిప్పు లిచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేసే విధా నాన్ని అమలు చేశారు. ఈ పోలింగ్లో ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్కూల్ పీపుల్ లీడర్ పదవికి ఈర్ల శైలజ, పాలపర్తి జగన్ విద్యార్థులు పోటీ పడగా పాలపర్తి జగన్ ఒక ఓటుతో గెలుపొం దాడు. గెలుపొందిన విద్యార్థికి ధృవీకరణ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి అయినా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పదిలం బాబు అందించారు. విద్యార్థుల ఓటింగ్ పోలీసుల పహారా మధ్య ప్రశాంతంగా జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులైన టి గురవయ్య ఎస్కే రషీదా బేగం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యంలో జరిగే వాస్తవ ఎన్నికలను ప్రతిబింబించే విధంగా ఓటింగ్ నిర్వహిం చడం జరిగింది. ప్రధానో పాధ్యాయుడు సి విజయభాస్కర్‌రెడ్డి ఎన్నికలను పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంబి నారాయణ సాంబ శివప్రసాద్ అనురాధ పద్మశ్రీ రమా శ్రీ నాయబ్రోసూల్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ పైకి ఎక్కిన లారీ

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం సమీపంలో అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై శనివారం ఓ లారీ అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. ఈ లారీ నంద్యాల నుండి మండపేట వడ్ల లోడుతో వెలుతున్నా సమయంలో ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయట పడ్డారు. ఇలా చాలా సార్లు ప్రమాదాలు, జరుగు తున్న పట్టించుకోని హైవే అధికారులు, ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, అక్కడి ప్రజలు కోరుతున్నారు.

27న బైరవకోనలో రెడ్ల కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఈ నెల 27వ తేదీన రెడ్ల కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్న సీఎస్‌పురం మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, భైరవకోన ట్రస్ట్‌బోర్డు మాజీ వైస్ చైర్మన్ సిద్దు వెంకటరెడ్డి, బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డిలు తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా సోమవారం బైరవ కోన లో నిర్వహించే రెడ్డి కార్తీక వనభోజన ఏర్పా ట్లను శనివారం వారు పరిశీలించారు. కార్యక్ర మంలో నియోజక వర్గం లోని భక్తులు రెడ్డి సం ఘాల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయిలో బొద్దికూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల హవా

వై.తులసి హర్షిణి

డి.బ్రహ్మ తేజ.

బి. హేమలత

విశాలాంధ్ర-తాళ్లూరు : ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు కర్నూలులో జరిగిన 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో రగ్బీ ఆట నందు మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను చాటుకున్నారు. అండర్ 14 బాలికల విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని వై

రగ్బీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం.

పోటీలకు ఎంపికైన కుమార్ శివరామకృష్ణ.

తులసి హర్షిణి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా అండర్ 17 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి డి బ్రహ్మ తేజ తృతీయ స్థానం సాధించాడు. అదేవిధంగా అండర్ 17 బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని బి హేమలత రగ్బీ ఆటల పోటీలో తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు జరిగిన రగ్బీ పోటీలలో అండర్ 19 బాలుర విభాగంలో పదవ తరగతి విద్యార్థి జి కుమార్ శివరామకృష్ణ పూణేలో జరిగే జాతీయ రగ్బీజక్టులో ఫస్ట్ స్టాండ్ బై గా స్థానం సంపాదించి జాతీయస్థాయిలో తమ పాఠశాల పేరు ప్రఖ్యాతులను ఇనుమడింప చేశాడు .రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మెడల్స్ సాధించిన విద్యార్థి విద్యార్థినీ విద్యా ర్థులను జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఆవరణలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిహెచ్ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ రవి ప్రసాద్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. సహ ఉపాధ్యాయులు ఎస్ వెంకటే శ్వర్లు, ఎన్ రవి, ఎం ధనలక్ష్మి, ఎస్.కె అబ్దుల్ కరీం, జె.లలిత, పి ఆంజనేయులు, ఎం స్వరూపా రాణి, పి ఉషారాణి, గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యా యులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్ అంజిరెడ్డి, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఎస్ యోగి రెడ్డి, పీసీ చైర్మన్ యు కృష్ణారెడ్డి, ఉన్నారు.

లింగ ఆధారిత వివక్ష, హింస ఎంత మాత్రమూ సరికాదు - కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : లింగ ఆధారిత వివక్ష, హింస ఎంత మాత్రమూ సరికాదని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. 'లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారంలో భాగంగా ఈ నెల 25 నుంచి డిసెంబరు 22 వరకు డి.ఆర్.డి.ఏ. మరియు మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. వీటికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో ఆవిష్కరించారు. ఈ ప్రచార కార్యక్రమ లక్ష్యాలను, కార్యాచరణను ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారానికి ఒక అంశంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మొదటి వారంలో 'లింగ ఆధారిత హింస', రెండో వారంలో 'బాల్య వివాహాలు', మూడో వారంలో 'రక్తహీనత', నాలుగో వారంలో 'ఆడపిల్లలకు విద్య' అనే అంశాలపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. లింగ ఆధారిత వివక్ష, హింసకు పాల్పడబోమని స్వయం సహాయక సంఘాల మహిళలతోపాటు వారి కుటుంబ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించేలా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలి పారు. సంబంధిత ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసు కుని వి.ఓ.ఏ.లు, సి.సి.లు, ఏ.పి.ఎం.లు, ఏ.సి.లు అందరూ ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. మరియు మెప్మా పి.డి. రవికుమార్, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏ.డి. అర్చన, డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాకల విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐదుగురు విద్యార్థినులు పాకల పాఠశాల నుంచి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ తెలిపారు అండర్ - 19 విభాగంలో ఐదుగురు బాలికలు కె.నందిని (డిస్కస్ త్రో), వి.అక్షయ (ట్రిపుల్ జంప్), కె.తిరుపతమ్మ (షాట్ పట్), వి.వైష్ణవి(ట్రిపుల్ జంప్), జి.ఎస్తేరు రాణి(800 మీ రన్) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఇ ఎంపిక పోటీలు కందుకూరులో జరిగాయి. ఎంపికైన యు-19 విద్యార్థినులు ఈనెల 27 నుంచి 29 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య తెలిపారు. స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదినారాయణ గారికి ధన్యవాదాలు తెలిపారు. పాకల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యా యులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు సంతోషా న్ని వ్యక్తపరిచారు. విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియపరిచారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన కోటపాటి నరసింహారావు కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో వైభవముగా జరిగాయి. ఈ వివాహ మహోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, కనిగిరి టీడీపీ నాయకులు, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్‌రావు, టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, దేవరపు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు, గుంటుపల్లి నాగేశ్వరరావు, పువ్వాడ రామారావు, వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) కోటపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులు జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస బాల్యవివాహాలపై డ్వాక్రా సంఘాలసభ్యులు అవగాహన కల్పించాలన్నారు. ఎంఈఓ 2 బరిగా నరసింహారావు మాట్లాడుతూ గ్రూప్‌లలో నీసభ్యులు పాఠశాలలోని బాల బాలికల విద్యా మరియు జెండర్ పై తెలియజేయాలన్నారు. ఏపీఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి డిసెంబర్ నెల 22వ తేదీ వరకు వారానికి ఒక కార్యక్రమం నిర్వహించాలని మొదటి వారంలో జెండపై రెండో వారంలో బాల్య వివాహాలపై మూడో వారం రక్తహీనతపై నాలుగో వారం బాలికల విద్యపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఎర్రా రామయ్య రాజయ్య వెంకటరెడ్డి అకౌంటెంట్లు అరుణ నాగమణి ఎంఎంఎస్ అధ్యక్షులు స్వప్న వివో ఏలు మండల సమాఖ్య ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

పది రోజులు జరగాల్సిన పరీక్షలని ఒక్క రోజుతో ముగిస్తున్నారు

కలెక్టర్‌కు బీసీ నేత జయరాం ఫిర్యాదు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రోజుకో సబ్జెక్టు వంతున కనీసం 10 రోజులు జరగాల్సిన పరీక్షల్ని, ఎయిడెడ్ విద్యాసంస్థలు ఒక్కరోజుతో ముగించేస్తున్నాయని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరాం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న రెండు పాఠశాలల్లోని పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి బంక చిరంజీవితో కలిసి బీసీ నేత జయరాం శనివారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిశారు. చిరంజీవితో సహా అనేక మంది అభ్యర్థులు రెండు పాఠశాలల్లో పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారని జయరామ్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్, ఈతముక్కలలో 6 కేటగిరీలకు చెందిన 7 పోస్టులు, చేకూరపాడు ఎస్వీఎస్ ఓరియంటల్ హై స్కూల్లో 4 కేటగిరీలకు చెందిన 7 పోస్టులకు గాను పాఠశాల వారీగా సబ్జెక్టు వారీగా పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. 10 క్యాటగిరి పోస్టులకు 10 రోజులపాటు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ రెండు స్కూళ్లలోనూ కామన్ గా స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, హిందీ పండిట్, ఎస్ జి టి పోస్టులు ఉన్నాయన్నారు. దీంతో అర్హులైన అభ్యర్థులు రెండు స్కోళ్లల్లోని పోస్టులకు దరఖాస్తు చేశారన్నారు. ఇందుకు సంబంధించి ఒకే అభ్యర్థికి రెండు పాఠశాలల నుండి వచ్చిన హాల్ టికెట్స్ ను జయరామ్ జిల్లా కలెక్టర్ కు చూపించారు. ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఈతముక్కల 27వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, ఎస్వీఎస్ ఓరియంటల్ హై స్కూల్ చేకూరపాడు 27వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్టు జయరామ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒకే సమయంలో జరుగుతున్న ఈ పరీక్షల వలన రెండు పాఠశాలల్లో వేరువేరు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అవకాశాన్ని నష్టపోతారన్నారు. ఎగ్జామినేషన్ టైం టేబుల్ చూసి, ఇదేదో మ్యాచ్ ఫిక్సింగ్ పరీక్షలాగా ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని జయరామ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రెండు పాఠశాలల పరీక్షలు కూడా ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ స్కూల్లో, ఒకే తేదీ ఒకే సమయంలో జరుపుతున్నారన్నారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, పది పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ గా, అయిదు రోజులు పాటు జరిపితే సరిపోతుందా? అని అడిగారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ యంత్రాంగం పరీక్షకు - పరీక్షకు మధ్య ఒక్కరోజు వ్యవధి విధానాన్ని అమలు చేస్తున్నదని, కనీసం ఎయిడెడ్ టీచర్ పోస్టుల పరీక్షల్ని పాఠశాల వారీగా, సబ్జెక్టు వారీగా 10 రోజులు పాటు నిర్వహించాలని జయరామ్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. డీఈఓ సుబ్బారావును పిలిపించి, మాట్లాడి అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఈనెల 27 సోమవారం ఒంగోలులో జరిగే ఎయిడెడ్ టీచర్ పోస్టుల పరీక్షకు హాజరుకావాలని ప్రైమరీ స్కూల్ ఈతముక్కల, ఎస్ వి ఎస్ ఓరియంటల్ హై స్కూల్ చేకూరపాడు నుండి అభ్యర్థులకు హాల్ టికెట్లు అందాయి. హాల్ టికెట్లు చూసుకున్న అభ్యర్థులు నివ్వెరపోయారు.

కనిగిరిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంగోలు : కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు కనిగిరిలో శనివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. దాగం రెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు అమర్నాథ్ రెడ్డి, స్వాతిల వివాహం సందర్భంగా జరిగిన సత్యం స్వామి వ్రతంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనం తరం నారపు శెట్టి నరసయ్య కుమార్తె కిరణ్మయి, వెంకటేశ్వర్ల నిశ్చితార్థ వేడుకలకు హాజరయ్యారు కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

కనిగిరిలో కదిరి బాబురావు నూతన కార్యాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఒంగోలు : నియోజకవర్గమైన కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు నూతన కార్యాలయ నిర్మాణానికి శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

బీఎస్పీ అధ్యక్షుడితో తగరం ఇమ్మానియేల్

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలంగాణ రాష్ట్రం ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్ నియోజకవర్గం కౌతల్ మండలం తలోడి గ్రామంలో శనివారం బీఎస్పీ అభ్యర్థి ప్రచారంలో తెలంగాణరాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రచారంలో వెలిగండ్ల మండలం వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేస్తూ బహు జనుల గొంతును వినిపిస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు ఆయన ఒక దిక్సూచిగా మారారని తెలి పారు. అజిత్ కుమార్, కుమార్ రాజా, చిరంజీవి, అరునకురెన్, సుబ్బయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ముస్లిం సోదరులకు వెన్నుపోటు

గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : రాష్ట్రంలో అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ముస్లిం సోదరులకు వెన్నుపోటు పొడిచారని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ వైసీపీ సర్కార్ ను విమర్శించారు.. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 12వార్డులో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో గిద్దలూరు నియోజక వర్గంలో షాదీఖానా భవనాలను మంజూరు చేసి ప్రారంభించటం జరిగిం దని అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, వాటిని ఎందుకు పూర్తి చేయలేకపోయారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన రంజాన్ తోఫా పథకాన్ని రద్దు చేశా రని, నాడు చంద్రబాబు మౌజాంలకు గౌరవ వేతనం ఇస్తే నేడు జగన్ సర్కార్ రద్దు చేసిందన్నారు. తెలుగుదేశం హయాంలో ముస్లిం సోదరులకు సంక్షేమాన్ని అందిస్తే, నేడు వైసీపీ పాలకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయాని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటు ద్వారా జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, 12వ వార్డు టీడీపీ నాయకులు పఠాన్ షాజీద్, షేక్ జానీ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, కౌన్సిలర్లు పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి, రాబర్ట్, మైనార్టీ నాయకులు షేక్ జాఫర్, షేక్ పెద్ద మస్తాన్, షేక్ అహ్మద్ బాషా, షేక్ మహమ్మద్ రఫీ, పఠాన్ ఆదాం ఖాన్, బద్రి బాషా, మహిళలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ

విశాలాంధ్ర-ఒంగోలు : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్‌ను వేగంగా పరిష్కరించాలని ఒంగోలు ఆర్.డి.ఓ. మరియు నియోజకవర్గ ఈ.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు బి.ఎల్.ఓ.లను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని బి.ఎల్. ఓ.లు, సూపర్ వైజర్లు, ఏ.ఈ.ఆర్.ఓ.లతో శనివారం ఆయన కలెక్టరేట్లోని స్పందన హాలులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి పెండింగ్ దరఖాస్తుల స్థితిగతులపై సమీక్షించారు. క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేయడంతో డోర్ నెంబర్లతో జంక్ లెటర్స్, ఒకే డోర్నెంబరుతో పదిమందికి పైగా ఓటర్లు ఉన్న కేసులపై శ్రద్ధ పెట్టి పరిశీలించాలని ఆర్.డి.ఓ. స్పష్టం చేశారు.

టీడీపీ కాపు నాయకునికి నివాళులు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కొంగలవీడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కాపు నాయకులు ఉలాపు శేఖర్ భౌతికకాయానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మండల టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన జిల్లా జడ్జి భారతి

విశాలాంధ్ర-కనిగిరి : న్యాయ సేవా శిబిరం, నల్సా కార్యక్రమంలో శనివారం స్థానిక పవిత్ర కన్వెన్షన్ హాల్లో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ . భారతి, కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కే .భరత్ చంద్ర పేదలకు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ సీనియర్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ అధ్య క్షులు పాశం పిచ్చయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు శిలం మాలకొండారెడ్డి, బాల నారాయణ, అచ్యుత సుబ్బారావు, బుర్రి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సయ్యద్ షాహిద్ మహమ్మద్, మాసపోగు చంద్రబాబు, ఇతర న్యాయ వాదులతో పాటు రాష్ట్ర న్యాయవాదుల గుమస్తా సంఘం నాయకులు సయ్యద్ యాసిన్, మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ .ఎస్ .రసూల్, పసుపులేటి అరుణోధర్ పాల్గొన్నారు.

విజయవాడలో మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబరు 27, 28న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలన్నింటికీ (ఆహార, వాణిజ్య, ఉద్యాన, సామాజిక, వన ంటలు) సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50% కలిపి (సి 2ం5) యం యస్ పీలను నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలనీ అన్నారు. రైతులు, పేదల పాలిట ఉరితాడు కాగల విద్యుత్ బిల్లును ఉపసంహరించాలనీ డిమాండ్ చేశారు. సమగ్ర ప్రభుత్వ రంగ వంటల భీమా సంస్థను ఏర్పాటు చేయాలి. వాతావరణ మార్పు, కరువు, వరదలు, వంట సంబంధిత చీడపీడల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు గానూ భీమా పథకం అమలు చేయాలి.నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలి. పని ప్రదేశంలో సమానత్వాన్ని, భద్రతను పెంచాలి. అసంఘటిత రంగ కార్మికులను రిజిస్ట్రేషన్ చేసి వారికి పెన్షన్తో సహా సామాజిక భద్రత అందించాలి. భవన నిర్మాణ కార్మికులను ఈఎస్ఐలో చేర్చాలి. సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఈ-శ్రమ పోర్టల్లో నమోదు చేసుకున్న కార్మికులందరికి ఆరోగ్య పథకాలు, ప్రసూతి ప్రయోజనాలు, జీవిత వైకల్య భీమా అమలు చేయాలి అయన డిమాండ్ చేశారు.నూతన పెన్షన్ పద్ధతి రద్దుచేసి, మునుపటి పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనీ అన్నారు. కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించి అమలు చేయాలి. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ డెయిలీ వేజ్, కంటిన్జెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలి. ఉపాదిహామీ పనిదినాలను రోజు వేతనం రూ. 600/-లకు పెంచాలి. ఇప్పటికే వున్న అంతర్ రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి నియంత్రణ) చట్టం-1979ని బలోపేతం చేయాలి. వారికి సామాజిక భద్రత అందించాలి అన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక కార్మిక, కర్షక, వ్యవసాయ రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ నయీం బెగ్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : నంద్యాల రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బాలికల ఎస్సీ హాస్టల్ 1ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారాధానమ్మ ఆకస్మికంగా శనివారం సాయంత్రం 5 గంటలకు తనిఖీ చేశారు. హాస్టల్ పరిశుభ్రతను, గదులను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులను హాస్టల్ వసతి, భోజనం, చదువు గురించి తెలుసు కుని, హాస్టల్ వార్డెన్‌కు దోమలు రాకుండా కిటికీలకు మెస్‌లు కొట్టించమని పలు సూచనలు చేసి యున్నారు. అదే విధంగా విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిఒచి బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వై.విమలమ్మ, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు మరియు బాలికలు పాల్గొన్నారు. సబ్ జైల్ ను కూడా పరిశీలించి ముద్దాయిల కేసు వివరాలు, భోజనాల గురించి, పరిశుభ్రత గురించి తెలుసుకున్నారు. జైల్ సూపరెండేంట్ యు.లింగారెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని కుమ్మరాం కట్టలోని గుడిపాటి పాండు పెద్ద పుల్లమ్మల కుమార్తె లక్ష్మి రాజేశ్వరి మరియు బాల సుబ్రమణ్యంల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కార్తీక మాసం సందర్భంగా భక్తులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. కార్తీక మాసం శనివారం మరియు శని త్రయోదశి సందర్భంగా భక్తులు దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేకువ జాము నుండే మహిళలు చన్నీటి స్నానం ఆచరించి తమ ఇష్టా దైవమైన దేవుళ్ళకు దీపారాధనలు చేశారు. అనంతరం పొంగళ్ళు పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పిల్లలకు చిన్నతనం నుండే సమాజం పట్ల అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : పిల్లలకు చిన్నతనం నుండే సమాజంపట్ల అవగాహన కల్పించాలని పీసిపల్లి సర్పంచ్ మరియమ్మ అన్నారు. మండల కేంద్రమైన పీసీపల్లి వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సర్పంచ్ మరియమ్మ అధ్యక్షతన శనివారం మండల స్థాయి అధికారులు జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ జెండర్ ఆధారిత హింసకు సంబంధించి అందుబాటులో ఉన్న చట్టాలు ప్రభుత్వ పథకాలు మానవ అక్రమ రవాణా నిషేధం పిల్లలపై హింసకు వ్యతిరేకంగా పోరాడటానికి స్వయం సహాయ సంఘాల సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు. సీనియర్ అసిస్టెంట్ నాగమణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచి చదివించాలని చిన్నప్పటి నుంచి పిల్లల్లో ధైర్యం నింపాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్ రేణుకాదేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస బాల్యవివాహాలపై డ్వాక్రా సంఘాలసభ్యులు అవగాహన కల్పించాలన్నారు. ఏపిఎం సత్యానందం మాట్లాడుతూ ఈనెల 25 నుంచి డిసెంబర్ నెల 22వ తేదీ వరకు వారానికి ఒక కార్యక్రమం నిర్వహించాలని మొదటి వారంలో జెండపై రెండో వారంలో బాల్య వివాహాలపై మూడో వారం రక్తహీనతపై నాలుగో వారం బాలికల విద్యపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రమణయ్య శశిరేఖ భ్రమరాంబ వివోఏలు మండల సమాఖ్య ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

తర్లుపాడులో జండర్ వివక్షతకు వ్యతిరేకంగా మహిళా సంఘాల భారీర్యాలీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక వైఎస్ఆర్ కాంతి పదం కార్యాలయంలో జండర్ వివక్షతకు వ్యతిరేకంగా ఏపిఎండి పిచ్చయ్య ఆధ్వర్యంలో శనివారం జాతీయ స్థాయిలోడే ఎన్.ఆర్.ఎల్.ఎమ్ జూమ్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఎస్ నరసింహులు, మండల విద్యాశాఖ అధికా రిని దేవరకొండ సుజాత మరియు శ్రీనిధి మేనేజర్ సులోచనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ నెల 25 నుండి డిసెంబర్ 22 వరకు సుమారు నాలుగు వారాల పాటు జండర్ వివక్షతకు వ్యతిరేకంగా వినూత్న పద్ధతిలో వివిధ కార్యక్రమాల ను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన అయ్యే రీతిలో కార్యక్రమాలను ఏర్పరచడం జరుగుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని స్వయం సహాయక సంఘాలలో పాఠశాల విద్యార్థులకు అన్ని శాఖల సహకారంతో 1. లింగ వివక్షత 2. బాల్యవివాహాలు 3. రక్తహీనత 4. బాలికల విద్యా ఆవశ్యకత ఈ నాలుగు అంశాల పైన నాలుగు వారాలపాటు అందరికీ అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు, అంతేకాక ర్యాలీలు, సమావేశాలు, వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీల ద్వారాఅవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏపీఎం,డి పిచ్చయ్య మాట్లాడుతూ కూతురినై నా కొడుకు నై నా పెంచి పోషించే విషయంలో గాని, విద్యా మరియు ప్రతి విషయంలో సమానత్వాన్ని పాటించాలని అన్నారు. సమస్యల నుండి బయట పడిన ప్రతి ఒక్కరిని గోప్యంగా ఉంచి వారిని సమాన దృష్టిలో చూడాలన్నారు. చట్టాన్ని తమ చెప్పు చేతుల్లో తీసుకోకుండా గ్రామ శాంతి, సౌభ్రాతృత్వం కోసం కృషి చేయాలన్నారు. రాజ్యాంగం ద్వారా సంకల్పించిన ప్రాథమిక హక్కుల, విధుల పై మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. పేద, బలహీనవర్గాల కు అండగా నిలవాలన్నారు. చివరిగా జెండర్ ప్రతిజ్ఞను మహిళలతో చేపించడం జరిగింది. ఏ పి యం డి పిచ్చయ్య, గ్రామ ఇన్చార్జి సెక్రెటరీ కాళంగి శ్రీనివా సులు, సీసీ, పి. సాయిలు, వివో ఏలు మండల సమైక్య కార్యవర్గ సభ్యులు కొప్పర పు రత్నమ్మ, అకౌంటెంట్ శ్రీదేవి గ్రామ సంఘ వివో ఏలు మహిళలు పాల్గొన్నారు.

శివాలయంలో, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాల్లో పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : శివుడికి అత్యంత ప్రీతి మాసమైన ఈ కార్తిక మాసం సందర్భంగా భక్తులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. కార్తీక మాసం శనివారం మరియు శని త్రయోదశి సందర్భంగా భక్తులు దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేకువ జాము నుండే మహిళలు చన్నీటి స్నానం ఆచరించి, శివాలయంలో కార్తిక దీపాలు వెలిగించి, అలాగే లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, మోట్ల మల్లికార్జునపురం ఆలయంలో, కార్తిక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మొట్ల మల్లికార్జునపురం వద్ద ఆలయ పూజారి అశ్విని కుమార్, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భైరవకోనను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రమైన భైరవకోనను ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి సెక్రటరీ కం సీనియర్ సివిల్‌జడ్జి కె శ్యాం బాబు, జూనియర్ సివిల్‌జడ్జి కనిగిరి కె భరత్‌చంద్ర, జూనియర్ సివిల్‌జడ్జి కె భవ్య, ఎక్సైజ్ కోర్టు న్యాయవాది ఆర్ వెంకటేశ్వర్లు శనివారం భైరవకోనను సందర్శించారు. ముందుగా భైరవకోనలోని జలపాతాన్ని సందర్శించి అనంతరం త్రిముఖ దుర్గాంబదేవి అమ్మవారిని శ్రీ భైరవేశ్వరస్వామిని సంగమేశ్వరస్వామిని దర్శించుకొని కుంకుమార్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చక బృందం న్యాయవాదులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వహించి దేవస్థానం ఆవరణంలో శేషవస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, స్థానిక ఎస్ఐ అనిల్‌కుమార్, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగులోకి 1000 సంవత్సరాల రాజుల కోట

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలో వెయ్యి సంవత్సరాల రాజుల కోట వెలుగులోకి వచ్చింది. ఈ కోట గురించి గ్రామంలో ఎవరిని అడిగినా తెలియదనిచెబుతూ ఉంటారు. కడప దగ్గర ఉన్న గండికోట నవాబులు రాజులు ఈ కోటను కట్టారని అందుకే ఈ ఊరి పేరు కూడా రాజుపాలెంగా వచ్చిందని గ్రామంలో స్వల్ప మెజారిటీ ప్రజలు చెబుతుంటారు. వెయ్యి సంవత్సరాలు అయినా ఈ రాజుల కోట చెక్కుచెదరకుండా నేటికీ నిలిచి ఉండడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో శనివారం లింగ వివక్షతపై జెండర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపీపీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జెండర్ ఆధారిత హింస, బాల్య వివాహాలు, రక్త హీనత, ఆడపిల్లలకు విద్య తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం రఘు మాట్లాడుతూ ఈ జెండర్ కార్యక్రమం ఈ నెల 25 నుండి డిసెంబర్ 22 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.